# దొంగగొడ్డు

– చావా శివకోటి

కంది చేను 'గీబు'గా పెరిగి – చాళ్ళు కలమెలిగినయ్.

నిరుడు – మిరప తోట వేసిన అడుగు గనుక – దానికి తోడు



వర్షాలు అదునుగా అందుకొనడం మూలాన – చేను పొగడపట్టిన పోట్లగిత్తలా మదపు వాసనేస్తున్నది. పెసర ఏరినాక అనప తీగా – అలచందా మరీ కలమెల్లిగి – అడవి లాగయినాయి. ఊళ్ళో ఎవడినోట విన్నా – ఆ చేను ఊసే.

ఊళ్ళో – ఇత్తనవు దున్న నిప్పటి నుంచి కన పడడం లేదన్నారు. కరణపోరి పల్ల బర్రె వెంట ఎర ఏసిన లగెత్తిందట.

మంచె మీద – కావిలున్న నాంచారయ్యకి – చేనుకు పడమటి పక్కన కందిలో చివర్లు కదిలినట్టనిపించింది. గాలికి గానీ ఊగుతుందేమోనని – కంళ్ళు చికిలించి చూసాడు. గాలి విసురునూ గమనించాడు. గాలి కాదనిపించింది. అంటే – ఏదో ఒక శాల్తీ – కందిలో జొరబడిందన్నమాట. అలా అనిపించగానే మంచె దిగాడు. కఱ్ఱ చేత వుచ్చుకొని, పడమటి దిశగా నడిచాడు. అంచున – గట్టు ఇవతల వున్న ఎత్తాటి బండ ఎక్కి నిక్కి నిక్కి చూశాడు. అంతగా అలికిడి అనిపించలేదు. ఇక లాభం లేదనుకొని చేలో దూరాడు. ఎంత ఉసిగా నడచినా పదడుగులు పడేసరికి ఉక్కిరిబిక్కిరిగా అనిపించింది. అనువులు – అలచందలు – దొడ్డ పెరిగి కంది చెట్లకు అల్లుకుని వున్నాయి. అడుగు కదువుదామంటే 'సైసు'గ అనిపించలేదు.

పైన –'గీబు' గనుక వురుగూ వుట్రా వున్నదేమోనని భయమైంది. మొన్నామధ్దెన రక్తపింజర – చుట్టేసుకొని కనపడ్డది – దాన్ని చంపేసరికి తల ప్రాణం తోకకొచ్చిది. బండలేసి – నజ్జు

చేయాల్పొచ్చింది. అప్పడప్పుడూ త్రాసుల బుసా వినపడుతున్నది. బయటేమో నిరాబుగ వుంది. ఈడ 'మరుగుం'టే – రాక ఏమి చేత్తాయ్' – అనిపించింది. మెల్లంగా చూస్తూ అడుగులేసాడు. అకస్మాత్తుగ 'పింజర' ఊల లాంటి శబ్దం వినిపించి గుండె ఝుల్లుమన్నది. పడే అడుగు ఆగిపోయింది. బాగా వంగి అనప తీగ జరువుతూ చూశాడు. తిరిగి వినిపించలేదు. ఉడతలు మాత్రం సయ్యాట లాడుతూ గింజా గింజ ఏరుకుని తింటున్నాయి. ధైర్యం తెచ్చుకుని తిరిగి కదిలాడు. పది బారలు నడచాక అనప గుబురులో కాలు మెలికపడి – ఊడదీసినా రాలేదు. వెనక్కి మళ్ళి మండల్ని తెంపి కాలు తీసుకుని అడుగు కదిపాడు. మరి పధి బారలు ఊపిరి బిగబట్టి నడిచేసరికి త్రాచు, జెర్రిగొడ్డు కలమెలుసుకున్నప్పటి బుసలా వినిపించి ఆగాడు. పని మీద వున్నవుడు వాటి కంట బడితే ఇంకేముంది. ఎంటబడి తరమిమరీ కాటేస్తయ్. ఉన్నచోట ఆగి – మెల్లిగా – నాలుగేపులా సార జూచాడు. కదలికకు సంబంధించిన అలికిడేమైనా కంళ్ళబడతదేమోనని!

ఒకటి రెండు నిముషాలు గడిచినయి. బుస మాత్రం ఉసిగా ఊపందుకొని ఆగింది.

ఉగ్గపట్టి – విన్నాడు నాంచారయ్య.

ఇంకా రెండు నిముషాలు గడచినయి.

ఈసారి ముద్దెట్టుకున్న చప్పుడు వినపడ్డది. అట్టాగే వింటున్నాడు. ఆనక మనుషులు గుసగుసలాడిన ట్టుగా అనిపించింది. మెడ చాపి చప్పడయినవైపు చూశాడు. మనుషుల్లాగానే అనిపించింది. తోడేళ్ళే మోనన్న అనుమానమూ వచ్చింది.

తోడేళ్ళయినా – ఈ గీబున ఎందుకు తిరుగు తయ్.

'ఇకలే –నడు' అన్న మాట– దాంతోపాటు గాజుల చప్పుడూ వినపడ్డది.

అమ్మనీయమ్మ. ఇది దొంగ గొడ్డు గాదు. మను సులే! ఈడేం చేత్తున్నారబ్బా! అనుకొని ధైర్యంగా ముందుకు కదిలాడు – గట్టునున్న జువ్వి చెట్టెవు నడచి అక్కడాగాడు – చడీ చప్పుడు కాకుండ!

కూసేపు – అయినాక పటేలుగారి పోరదు – లచ్చమయ్య బయటకొచ్చిండు. వాడెంటనే ఓ 'పోరి' తోవకొచ్చింది.

ఎనకా ముందూ చూసుకొని రవికా – పవిటా సర్దుకొని – వంటికీ – పరికిణీకి అంటిన మట్టిని దులువుకొంటుంటే – లచ్చమయ్య సాయం చేసాడు. 'చాల్లే సంబడం' అంటూ తోవనపడ్డది పోరి – దాన్నందుకున్న చలమయ్య వాడేసు కొని ముద్దెట్టెండు బలంగ! అదేమో వడుపుగా విదిలించుకొని పరుగో పరుగు. అట్ట తిరిగి చూసే సరికి – వలుసులా కూడా కనపడలేదు. జమ్మి చెట్టు మొదట మంచి ఆ పోరిని చూసిండు నాంచారయ్య.

కొత్తగ ఊళ్ళోకొచ్చిన – బ్రహ్మం కోడలు.

మాంచి ఇది గుంటది. ఒగరూ సొగసూ దాని పొత్తనిపిస్తది.

వెల కిందట ముత్యాలమ్మ జాతరప్పడు కనపడితే – విమ్ములు వడిగిండు. 'ఫలానా కొత్తకోడలు అన్నాడు.

అది నడుస్తుంటే – అటే చూసిండు – నడ కలో నీటుంది – రాజసవు దీటుంది. వయుస్స పిటపిట రెవిక బిగుతులో కనపడ్డది. కంళ్ళు – అమ్మో – ఓరగ చూస్తే ఎంతటి మగోడైనా ఆగి జావకారిపోవాల్సిందే. నడుం మరీ ఉందా? లేదా? అన్నట్లుంది. అమ్మో! అప్పడే వళ్ళంతా తిక్కతిక్కగయిపోయింది.

'మరి ఈ లచ్చముడికీ దానికీ లంకెట్ట కుదిరి నట్టు? అదీ నా అడ్డాలోకా రావడం?'

"లచుముడు?" అన్నాడు నాంచారయ్య.

ఉలిక్కిపడి ఆగిండు –

'తాను దానితో లగెత్తితే పోయేది' అనుకున్నాడు.

"ఏందిది?" అన్నాడు.

"ఏముంది" అన్నాడు చావు నవ్వు బలవంతాన నవ్వి.

మోదుగాకులో వుగాకు పెట్టి చుట్టి మోరుగు ఆకు ఈనెతో చుట్టను చుట్టి చివర్లు కొద్దిగా కొరికి – చెవిలో పెట్టేడు నాంచారయ్య.

"వనభోజనాలవుడు – ఒంటరిగ కనపడితే 'నువ్వు లేకపోతే చచ్చిపోత' అన్న వెనకంగ వాటే సుకుని. బిత్తరపోయి నన్ను చూసి విదిలించు కుంది. 'ఇక ఆగలేను' అంటూ జడ అందుకున్న 'అట్టనా!' అని అరవబోయింది. రాటలోకి గబు క్కున తీసుకొని పెదాల్ని మూసిన.

అంతే – ఏమనుకుందో– ఏమో గానీ – 'మావోంళ్ళకు తెలిస్తే?' అంది. 'అది నేను చూసుకుంట' అన్న– అంతే లగెత్తింది. మళ్ళీ దొరకలా. ఈ పొద్దు గడ్డి కని బయలుదేరింది. ఎంటపడ్డ. ఈడ కుదిరింది" అని ఆగిండు.

"మొన్నీమద్దెన దొంగ గొడ్డేదో పడ్డదని – మంచె దిగి – నా చావు నేను చచ్చిన. అదీ నువ్వే గదూ!" అన్నాడు ఉరిమి చూస్తూ.

తలదించుకుండు.


"దాని మామతో చెప్పమంటవా?" అన్నాడు తాపీగా – చుట్టకు చెకుముకి దూది నిప్ప అంటపెడుతూ.

"చెపుదువుగాని" – అని "ఇగో శనివారం మద్దె నేళ్ళ – నువ్వు 'గంగ'తో చేలోకెళ్ళడం నేను చూసిన గద! అది దానయ్యతో నేనూ చెప్త" అని తోవనపడ్డడు.

నాంచారయ్య కుదేళ్ళయిండు.

'అన్నీ దొంగ గొడ్లే. ఆరాకు పోవడమెందుకు – అల్లరవడమెందుకు' అనిపించి మంచేవు నడిచిండు నెమ్మదిగ.

## విదేశీ విద్య సలహాదార్లు



ఇటీవల కాలంలో విదేశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల సంఖ్య గణనీ యంగా పెరిగింది. ప్రతి ఏటా వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకై విదే శాలకు తరలివెళుతున్నారు. దీనితో విదేశాలలోని వివిధ విశ్వ విద్యాయాలు అందిస్తున్న కోర్సుల వివరాలు తెలి యజేయడానికి, విద్యార్థులను విదేశీ విద్య పట్ల ప్రోత్సాహం అందించడా నికి వివిధ సంస్థలు, ఏజెన్సీలు ఏర్పా టయ్యాయి. వీటిలో రెండు రకాలు ఉంటాయి. విద్యా విషయ సలహా దారులు(ఎడ్యుకేషన్ అడ్వయిజర్లు), కౌన్సిలర్లు. అడ్వయిజర్లు అంతర్జా తీయంగా దాదావు అన్ని విద్యా సంస్థ లకు కలిపి, మొత్తం సమాచారం అందిస్తారు. వీరు ప్రత్యేకంగా ఏ విశ్వ విద్యాలయానికి గాని, విద్యా సంస్థకు గాని ప్రతినిధులు కారు. యునైటెడ్ స్టేట్స్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఇన్ ఇండియా(యు.ఎస్.ఐ.ఎస్.ఐ), బ్రిటీష్ కౌన్సిల్ వంటివి అంతర్జాతీయ విద్యా సలహా సంస్థలు. ఇందులో పనిచేసే సలహాదారులకు నెలకు ఇరవై నుండి నలభై వేల రూపాయల వరకు జీతం లభిస్తుంది. వీరి వద్ద ఆయా దేశాలలో విద్యకు సంబంధించి పూర్తి సమా చారం లభ్యమౌతుంది. వివధ విశ్వ విద్యాలయాలు అందిస్తున్న కోర్సులు, వాటివల్ల కలిగే ఉపాధి,ఉద్యోగ అవ కాశాల గురించి కూడా వివరిస్తారు. అంతే కాకుండా విద్యార్థులు ఆయా విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు చేసు కోవడంలోను, వీసా పొందడంలోను సహకరిస్తారు.

ఇక కౌన్సిలర్లుగా వ్యవహరించే వ్యక్తులు, సంస్థలు ఏదైనా ఒక విద్యా సంస్థకు చెందినవారు. వీరు కేవలం ఆ విద్యా సంస్థ, కళాశాల గురించి మాత్రమే విద్యార్థులకు తెలియజేస్తారు. ఇతర కళాశాల, విద్యా సంస్థల కంటే తమ సంస్థ ఎంత గొప్పదో అన్న విషయాన్ని వివరించడానికి శ్రద్ధ కనబరుస్తారు. వీరిని కలవడం వల్ల ఆయా దేశా లలో ఉన్న ఇతర విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాల వివరాలు, కోర్సులు తెలిసే అవకాశం అంతగా ఉండదు. ముందుగా ఎడ్యుకేషన్ అడ్వయిజర్లను కలసి తగిన సమాచారం అందిన తర వాత కౌన్సిలర్స్, కౌన్సిలింగ్ సంస్థలతో కలవడం వల్ల ఉపయోగం ఎక్కువగా ఉంటుంది. ఎడ్యుకేషన్ అడ్వయిజర్లు విద్యార్థుల ఐక్యూను కూడా పరిగణ లోకి తీసుకొని సలహాలను ఇస్తుం టారు.